# పోరుబాటల్లో

—కార్మిక

రామలింగు జావి కాంపౌండులోకి వచ్చేటాల్లకె మధ్యాహ్నం మూడు గంటల చీటి విన్పించింది. ఇకదాంతో అంతవరదాక వడి వడి నడక కాస్త పరుగ్గా మారి మ్యాన్ వే రూమ్ కాడికి చేరుకున్నడు.

అప్పటికె మ్యాన్ వే రూమ్ కాడ గుమికూడిన కార్మికుల గుంపులో ముందు నుంచున్న కార్మికుడెవడో మ్యాన్‌వే గుమస్తాతో ఘర్షణ పడుతున్నాడు. రామలింగుకు ఆ మాటలు అస్పష్టంగా విన్పిస్తున్నాయి.

“నన్ను అడుగుతే నేనేం చెపుతా పోయి ఆ మేనేజర్ని కలువు. ఆయన చెపుతడు ఎందుకు కలువమన్నడో.... ఆయన నాకు చెప్పింది నీకు చెపుతున్న,” అన్నాడు విసుగ్గా

“సరె అట్లనె పోతా నాకెమన్న భయమా ముందు మీరు టైముకు వచ్చినట్టు రాసుకోండి. ఆ తర్వాత ఆలస్యమైంది మళ్ళి మస్టరు లేదంటే బాగుండదు, అన్నాడు. ఆ కార్మికుడు కిటికి వద్ద నుండి బయటికి వచ్చిండు. రామలింగు అతన్నిచూసి “మళ్ళేమి ముంచుకొచ్చిందటనె చంద్రన్నా” అన్నడు.

వేపు పురోగమింపజేస్తున్నాయి. మొలైసే రేపటి దక్షిణాఫ్రికా ఫలదీకరణ కోసం ఇవాళ రాలిపోయిన 250 నొక పూరేకు.

---

(మేరీ బెన్సన్-స్ట్రిగుల్ ఫర్ ఎ బర్త్ రైట్‌కు కృతజ్ఞతలతో)

డిసెంబర్ ఒకటవతేదికి భూమయ్య కిష్టాగౌడ్‌లను ఉరితీసి దశాబ్దం పూర్తయింది. ఉరిశిక్షలను రద్దుచేయాలని మరొకసారి నినదిస్తూ ఇటీవల దక్షిణాఫ్రికాలో ఉరి తీయబడ్డ కవి బెంజిమెన్ మొలెసె సంస్మరణలో ఈ వ్యాసం.

"ఏమో....ఎందుకో....తెల్సుకొని వస్తా" అంటూనె చంద్రయ్య మేనేజరు రూమ్‌కు గబగబ నడిచిండు.

"మరి చెల్లించు కుంటాండ్లు", మందిలో నుండి ఎవడో గణిశిండు.

"ఆఫీసు ముందు చూపినా పోలీసోల్ల వ్యాలుంది"

"అంతేనా C. P. I. లీడరు భాస్కరరావు కూడా వచ్చిండు"

"అయితే మళ్ళేదో కుట్రి చేస్తానంటె వుంది," ఎవడో వ్యంగ్యంగా దీర్ఘం తీ సి ం డు.

"చేసుకొనీ నా లంజెపియ్యి... ఎవడేం పీక్కుంటడో."
అలా తలోమాట మాట్లాడుకుంటనె మ్యాస్‌వేలో మస్టరు చెప్పి ముందుకు కదులు తున్నారు.

అప్పటికె కార్మికులు, అలస్యమౌతుందని తొందర పడుతున్నారు. ఈ మధ్య బావులమీద ఎక్కడలేని చెక్కింగు నడుస్తాంది. మూడు గంటలకు ఒక నిముషం ఆలస్యమైతే చాలు మస్టరు బుక్ క్లోజ్ చేస్తాండు....ఆ తర్వాత ఎంత బ్రితిమిలాడినా బామాడిన ఏం లాభముండదు. ఇక ఆ రోజుకు మస్టరు సున్న.

రామలింగు మస్టరు చెప్పి అటునుంచి అటే ల్యాంపు రూమ్‌కు వెళ్ళి ల్యాంపు తీసుకొని అటువైపున్న దారిగుండా కొత్తగా కట్టించిన బ్యారక్స్‌లోకి వచ్చిండు.

అప్పటికె అక్కడ వోవరుమెన్లు, సర్దాను, అండర్ మేనేజర్లు హాజరుగున్నారు. ఇదివరలో అయితే వోవరుమెన్లు తీరిపాలివచ్చి వర్కు డిస్ట్రిబూషన్ చేసెటోళ్ళు ఇప్పుడా పద్ధతేలేదు మస్టరు పడ్డ మరుక్షణంలోనే వోవరుమెన్లు వర్కు డిస్ట్రిబూషన్ చేస్తున్నారు. మస్టరు పడ్డ మరో పావుగంటలోనే బాయిమీద ఒక్కరు కన్పించకుండా బాయిలోకి దిగిపోతున్నరు.

అందరు దిగినంక నెమ్మదిగా మరోగంట అలస్యంగా దిగే సర్దార్లు, కార్మికులు డిస్టిల్‌లోకి చేరుకునేటాల్లకు హాజరుగుంటాండ్లు ఇక వోవరుమెన్లు కూడా అంతే.

కొత్త మేనేజింగ్ డైరక్టరు వచ్చిన కానుంచి, అన్ని కొత్త కొత్త రూల్సు పెట్టిండు. అంతా స్ట్రిక్టు అయిపోయిందంటాండ్లు ఏది ఏం అయితేనేం సర్దార్లు, వోవర్‌మెన్లు, అండర్ మేనేజర్లు కూడా కార్మికులతో పాటే దిగి, చేతిలోని పొన్నుకర్రి లను తాడించుకుంటూ "ఏమైందింకా వర్కు స్టార్టు చెయ్యలేదా ? ఫస్టు షిప్టులో వచ్చిన రెజంగ్‌ను మించిపోవాలి" అంటూ హెచ్చరిస్తున్నారు.

స్వయంగా కళ్ళముందు అండర్ మేనేజరు కనిపించి పురమాయిస్తుంటే ఇక సర్దార్ల, వోవరుమెన్ల హడావిడి చూడాల్సిందేమరి.

సర్దార్లు, లాడిసోల్ల దగ్గరికి పోయి "పని మొదలుపెట్టండి ..లాడీసులు రాలేదా ట్రామరోల్లేం చేస్తాండ్లు, బర్తీలు పైకి పోవాలి...... ట్రామరు డ్రైవర్ నిదరపో తుండా ? అంటూ చిర్రుబుర్రు లాడుతు కమానోల్లను సమీపించి "ఇంకా ఇక్కడే ఉన్నారేందిపోయి జీపుల దగాయించుండ్లి పేసులు వెడల్పు కానివ్వద్దు పేసులు వెడల్పు అయ్యేదుంటె ఒక్కొక్కరికి లెటర్సు ఇస్తా" అంటు హడావిడిగా అటు ఇటు తిరుగుతు, మళ్ళీ లాడీసోల్ల దగ్గరికి వచ్చి "లాడీసులు వచ్చినయి తొందర తొందరగా నింపు కోండ్లి ఎన్ని టబ్బులు నింపుకుంటే అన్ని పైసలు మీయెవాయె, అంటు తొందర పెడుతున్నారు.

రామలింగుకు ఇదంతా వింతగానే ఉంది. ఇదివరలో అయితే టబ్బులుసప్లయిలు సరిగా ఉండక ఇబ్బంది పడెడోళ్ళు ఇప్పుడట్లాలేదు. ఇదివరలో ఆవరేజ్‌గా టబ్బు టబ్బున్నర నింపెకాడ ఒక్కొక్కరు రెండు రెండున్నర టబ్బులు నింపుతాండ్లు. ఇక దాంతో పెసుల్ల పనివొత్తిడి పెరిగి ముసలిముతకోళ్ళు పనిచేయలేక పోతండ్లు క్షణం ఇరాంలేకుండా ఎనిమిది గంటలు గర్మిపెసుల్ల గాలి లేక దగ్గుతు, దమ్ముతు పని చెయ్యలంటె వాళ్ళతో అయ్యేపనా ? మంచి కండ పుష్టి గల యువకులకె ఎనిమిది గంటలు పన్జేసిపైకి రావాలంటె ప్రాణమంత సొడసొడలు పోబట్టె...నల్గురు పట్టుకొని తన్ని తగలేసినట్టు వాళ్ళంతా ఒక్కటి నొప్పులు....

ఇక కమానోల్లు మేం ఎక్కడని చావాలి ? ఒక్కసారి రెసులంటె మరోసారి జీపులని, మరికాసేపట్లో [illegible]టికి అనిరి. క్షణం సేపు మిషనుకు ఇరాం లేకుండే

షొక్కలు కొడ్తానెడన్నర ? షాట్ ఫైరర్సు వచ్చి మందుదట్టాయించి బొగ్గుకాల్చిడ్సోం; లేదో, పొగ ఇంకా పోకాముందె లాడీసోల్లు బొగ్గు నింపెందుకు పెసులకు పోతండ్లు.

ఇక టింబరింగ్ వాళ్ళు, మిషనిష్టులు, పిట్టర్లు, హెల్పర్లు, తాటికమ్మరోళ్లు ఎవర్నిచూసినా ఏముంది ఎదురుగానే సూపర్‌వైజర్లు దగ్గరుండి "కానిమ్ కానిమ్" అని తొందర పెడ్తున్నరు. మొత్తానికైతె ఎనిమిదిగంటలు కారిక్కులు ఇరాంలేకుంద పన్జేయిస్తాండ్లు.

ఇదంతా ఎట్లా ఉందంటే చాట్ల తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టిగా తంతుగా ఉంది. కంపినోడు వొయ్యకుంటా ముయ్యకుంటా ఎక్కడ నొక్కాల్నో అక్కడ నొక్కిండు. ఇక అంతె మొత్తం యంత్రమంతా గిరగిర లాడినట్లు ఆడుతున్నారు.

క్షణం ఆలస్యంగా లాడీసులు వస్తె ఫిల్లరోళ్ళు ట్రామరోల్లమీద, ట్రామరోళ్లు హాలర్ డ్రైవర్ల మీద ఎగురతాండ్లు. కమానోల్లు లాడేసోల్ల మీద కోపంగ ఉన్నారు. ఇట్లా కార్మికులు ఒకరిమీద ఒకరికి తెలియకుండానే కోపాలుకల్గి ఈనిన కుక్కల తీర్న పన్జెసే పెసుల్లా కొట్లాడు కుంటాండ్లు.

అగ్గో అటువంటి సమయంలో-

రామలింగు ఆరోజు బాయిలో నుండి పైకి ఎక్కేసరికీ ఆ గ్యాంగోల్లకు రోజు వారికంటె మరోగంట ఆలస్యమైంది. రామలింగు వెంట వెంకటస్వామి ఉన్నడు. అతనికి కోపంతోని పెదవులు వనికినయి. ప్రాణమంతా సొదసొదలు పోతాంటె నోటికొచ్చినట్లల్లా ఏదోఏదో వాగుతాండు. అదివిని వినట్టు రామలింగు నడుస్తున్నాడు.

అర్ధరాత్రి పన్నెండు దాటింది. రాత్రి ఆకాశంల చుక్కలు తేటగా కొట్టొచ్చి నట్టు కన్పిస్తున్నాయి. కొద్దిగా చల్లగాలి వీస్తుంది బంకర మీదున్న కార్మికుడు అస్పష్టంగా అటు ఇటు కదులుతు కన్పించాడు. బంకరు కింద లారిలో బొగ్గు తోడేరు బడ బడ కూలిన బొగ్గు చప్పుడు విన్పిస్తూంది. అర్ధరాత్రి నిశ్శబ్దాన్ని ఛేదిస్తుంది.

వెంకటస్వామి ఇంకా వదురుతూనె ఉన్నడు. కుక్కలు పొడవ..లేబరోడు మనిషి కాదు...గొడ్డు...గొడ్డేంది...అంతకంటె హీనాతి హీన్మం సంపక తింటాండ్లు

తిననీ... ఏం తింటరు నా లంజె పియ్య", అని గుణిశిండు. మళ్ళీ కాసేపు ఏం మాట్లాడ కుండానే పోయి పంపు కింద నడుం పెట్టి సల్లగా వొళ్ళంతా పట్టిన బురదంతా కడుక్కున్నరు, ఇద్దరూ.

"రైటర్ అపుట్ మస్టర్ ఏస్త దోతేదో" రామలింగు గుణిసిండు.

"ఎందుకెయ్యడు..ఇదేవన్నా మన ఇంట్ల పెండ్లి ఉండి ఆగిపోయినమా ఏందీ.. అందరి లెక్క మనం బరాబరీ లాడీసులు నింపితిమి. మేనేజుమెంటోడు ట్రాక్ లైన్ సరిగా వెయ్యకపాయె ఇక నిండిన లాడీసులు గులాయిదాక దొబ్బుకొస్తాంటే అది పట్టీలు ఏడె. ఇక అది లేపి మళ్ళీ నింపి వచ్చేసరికి గీయాల్లయిందా ? అంటూ ఊపును బనీనుతో తుడుచుకున్నడు.

రామలింగు ఏం మాట్లాడలేదు మాట్లేడేందు అండ్ల కొత్తదనమేది కన్పించలేదు. అతనికి మాట్లేడెందుకు ఓపిక కూడ లేదు. మౌనంగా తలపంకించి వాటరు ట్యాప్ కింది వీపు పెట్టిండు సల్లటి బొగ్గు బురద సంకల కిందుగా జారింది. ఒళ్ళు కంటిన బురదంత పోయెసరికి కాస్త హాయనిపించింది. అట్లాగె దోసెట్ల నీళ్ళు పట్టి రెండు గుక్కలైతె నోట్లో పోసుకున్నడు. కడుపంత దేవినట్లయింది.

వెంకటస్వామి ఇంకా వాగుతూనె ఉన్నాడు ఇక ఆ రైటరోని పెద్ద నిక్కుడు వాడు, అపుట్ మస్టర్ వేయంటే, కింద మీదగా చూసి, యాంకు రాక పోయిన వంటు నీల్గుతడు వాని లెక్కన ఏంక కింద కూసొని మూడు ఏడు ఏస్తె మనకు జీతం వస్తె బాగానె ఉండు.

అనుకున్నట్టుగానె మ్యాన్ వే రూమ్‌ల రైటర్ వొంటినిండా ముసుగుతన్ని కుర్చీలో పడిజోగుతున్నడు. మస్టర్ వేసె కిటికి ముందు అలికిడయ్యేసరికి కళ్ళుతెరిచి ఏంకావాలన్నట్టు చూసిండు.

"అపుట్ మస్టర్ సార్" రాములింగు.

"ఎప్పుడూ పడ్తె అప్పుడొచ్చి మస్టరంటే ఎయ్యటానికి నాకేం పనిలేదా ఇక్కడ మస్టర్ క్లోజ్ చేసినా, పోయి మేనేజరుతో చిట్టి రాయించుకొచ్చుకో, పో". 954

"వాడెక్కడుంటడు పోయి పక్కల పచ్చగ పండుకొని ఉంటడు" వెంకటస్వామి నసిగిండు.

రైటర్, ఎవరది అన్నట్టుగా రామలింగు వెనక్కి చూసిండు కోపంగా కండ్లకు ఎదురుగా లైట్ కాంతి పడి చీకట్లో ఉన్న వెంకటస్వామి కనిపించలేదు. అలవాటు ప్రకారం కోపంగా అరిచేవాడల్లా ఎందుకో నోరు దగ్గరపడ్డది. అసలైతె వాతావరణం ఏం బాగాలేదు. లేబరోడెవడూ మునుపటి తీర్గ ఉంటలేడు. వీళ్ళకేదో మాయిన గాలం వచ్చినట్టుంది. ఓ దొర లేదు, ఓ రైటర్ అన్న గౌరవంలేదు. పెట్రేగి పోతాండ్లు ఇదంత ఏదో నాశన గాలానికి వచ్చినట్టె ఉంది నాకెందుకొచ్చిన తంటా" అనుకున్నడు, మనసులోనె.

"ఇంత సేపటి దాక అవుట్ మస్టర్ పడకుండా ఏం చేసిండ్లు" కాస్త శాంతంగా నోరుకాస్త తొస్సు పోతాంటే గుణిశిండు.

రామలింగు నెమ్మదిగా బదులు పలికిండు. "బర్తీలు పల్టీ పడ్డయి అది నింపి వచ్చెటాల్లకు గీయాలయింది సార్".

ముసలి రైటరింకేమి మాట్లాడకుండానే మస్టరు బుక్ తీసి మస్టరేసిండు.

ఇద్దరు బయిటికి నడిచార. బావి కాంపౌండు దాటి వస్తుంటె కొత్తగా తీసిన కంతకాలు కానక వెంకటసామి ముందుకు మొగ్గిపోయేవాడల్లా నిలదొక్కుకొని", నీ యవ్వగిక్కడ గీ పొక్కలెందుకు తీసినట్టు ?"

రామలింగు, వెంకటస్వామి కేసి "ఏమన్నా దెబ్బ తాకిందా" ? అని అడిగి "బాయి మీద కాంపౌండు కడ్తుండ్లు ఎందుకో ?" అన్నడు.

"ఏమో ఎవని కెరుక. రోజుకో కొత్త రూల్ రాబట్టె ఇదివరకు గీ బాయిల మీద గింతస్ట్రిక్ట్ ఉండెదా ? ఇన్ మస్టర్, అవుట్ మస్టర్ తప్పకుండా వేయించు కోవాలట ఇక అంత ముందు బాయి మీదనే వోవరు మెన్లు, సర్దార్, పని డిస్ట్రిబూషన్ చేసెటోళ్లు ఇపుడివన్ని బాయిల చేస్తుండబట్టిరి. పన్ల కూడ ఎంత ఒత్తిడి పెరిగిందని నల్గురు మనుషులు పట్టుకొని చితక తన్నినట్టు కాబట్టె ఇక గట్లనె బాయి మీద కొచ్చిన లేబరో

దెవడో తిర్గిపోకుండా బాయిల చుట్టూ గోడలు కట్టి గేట్లు పెడ్త రేమో" అన్నడు. వెంకట స్వామి రామలింగు ఏం మాట్లాడకుండా ముందుకు సాగిండు.

"గిట్ల పెట్టుడె కాదు, ఆ గేట్లకాడ పోలీసులను పెట్టి, బిడ్డా చేస్తరా పని చేయండ్రి, లేకుంటె తుపాకులతోని కాల్చేస్తే మంటరేమో, అన్నడు వెంకటస్వామి, మళ్ళీ మాటలను పొడిగిస్తూ "ఇప్పుడేమన్నా తక్కువ చెలాయించుకుంటాండ్లా రేపు నువ్వన్నట్టు చేసినా ఆశ్చర్యపొయ్యేదేమిలేదు"-రామలింగు.

వాళ్ళు అట్లా నడుచుకుంటూ-విఠల్ బస్తీకి పోయే దారి రైల్వేట్రాక్ పక్క నుండి పోయే కాలిబాటకాడికి వచ్చినంక వెంకటస్వామి సెలవు తీసుకొని ఖూడిద బస్తీ కేసి నడిచిండు. రామలింగు ఒక్కడె అడ్డదిడ్డంగా ఎత్తు పల్లాలున్న ఆ కాలిబాట వెంట పడి వడివడిగా కాళ్ళు జాపుకుంటు నడక సాగించాడు.

అలవాటయిన ఆ దారి గుండా అతను చకచకా నడిచి పోతున్నాడు. మరొక రెవరన్నా కొత్త వారయితే ఆ దారి గుండా ఆ చీకట్లో నడవాలంటే కష్టమే మరి. అప్పుడప్పుడు 2 ఇంక్లైన్ కాడున్న C. S. P. నుండి బడబడలాడుతున్న చప్పుడు విన్పిస్తుంది. మధ్య మధ్య రోడ్డుమీద పోయే లారీల చప్పుడు తప్ప, కనుచూపు మేరలో నిశ్శబ్దంగా చీకటిగా ఉంది. దూరంగా ఫెర్టిలైజర్ సిటీ ఆ చీకట్లో మెర్కురి దీపాల మధ్య వెలిగి పోతుంది. మరో పక్క గోదావరి ఖని టౌన్ లైట్లకాంతిలో నిద్దురపోతుంది.

ఎత్తుగా వున్న మట్టిదిబ్బను ఎక్కి అటు వైపుగా ఉన్న వంపులోకి కాలిబాట వెంట దిగాడు. ఆ వంపులో పారే మురికి కాలువలను దాటి మళ్ళి పైకి ఎక్కాడు. మరోఫర్లాంగు దూరమైతే బస్తి ఉందనగా, అతను కాలిబాటను వీడి మళ్ళి రోడ్డెక్కాడు ఆ రోడ్డుమీదంతా చీకటిగా ఉంది. రోడ్డు కిరువైపులా ఉన్న చిలుకాంచ దెట్లు చీకటిలో జడలు విరబోసుకున్న దయ్యం తీర్గ నిలుచున్నాయి.

అకలి, నీరసం, అలసటతోని పాదాలు తడబడుతున్నాయి. నెత్తిమీద టోపీయే బరువుగా తోచింది. చెట్టు నీడలోకి వచ్చాడు.

ఆ చీకట్లో టపటప పాదాలను చప్పుడు చేస్తూ ఎదురుగా ఎవరో ఉరికి వచ్చారు. లంగో ? దొంగో ? ఆ చీకట్లో ఎవరైంది కనిపెట్టలేక పోయాడు.

ఎదురుగా తన వైపే వస్తున్నది చూసి భయంతో ప్రక్కకు తప్పుకోవటం కోసం రోడ్డుకు కుడివైపున్న ఖాళీ జాగలోకి పరుగు పెట్టారు.

అంతలోకె పీమ్ పీమ్ మంటు విజిల్ విన్పించింది. అటు నుంచి బూట్లచప్పుడు విన్పించింది.

రామరింగు పై ప్రాణం పైనే పోయింది. అంతకు ముందెప్పుడో ఆర్నెల్ల క్రింద అదేదో బందిపోటు దొంగలు ఇట్లాగె చీకట్లో ఒంటరిగా వచ్చెపోయెవారి మీద దాడి చేసి కర్రలతో కొట్టి చంపిన సంగతి గుర్తుకొచ్చి కాళ్ళు వనికినయి.

ఒక క్షణం గాబరాపడిపోయి ఎటుకదల లేదు. మరుక్షణంలో వెనక్కి తిర్గి పరుగుబెట్ట సాగిండు.

విజిల్ చప్పుడెక్కువైంది.

ఎవడో బలం గల్లోడు బూట్లు టప టప లాడించుకుంటు పరుగుపెట్టి ముందుకు పోతున్న వాడ్ని అందుకోలేక చేతిలోని లాటిని విసురుగా విసిరిండు. అది టప్పుమని పీపులో తాసి ఆ ఊపుకు కూఁబడి పోయిండు.

కోపంతో ఉరికి వచ్చినవాడు పెక్కుమని వెన్నులో తన్నిండు. ఫుట్ బాల్ లా మెలికలు తిర్గిపోయిండు. అంతలోనె అక్కడికి పరుగెత్తు కొనివచ్చిన మరి ఇద్దరు పోలీసు జవాన్లు చేతిలో కర్రలతో బాదటం మొదలు పెట్టారు.

దెబ్బలకు కాచకునె ఓపిక కూడా లేక ఈ హఠాత్తు సంఘటన దిగ్భ్రాంతిచెంది, కర్రదెబ్బలను తట్టుకునేందుకు చేతులడ్డంగా పెట్టిండు.

అప్పుడు రామలింగు వాళ్ళను చూసి గుర్తుపట్టిండు కాకి బట్టల పోలీసులు. "ఎందుకు బాంచెను నన్ను గిట్ల తీర్గ కొడుతాండ్లు", అన్నాడు.

చుట్టు గుమికూడిన పోలీసులు ఒక్క క్షణం ఆగిపోయిండు. అందులో ఒకడు "ఏంరా మమ్మల్ని చూసి ఎందుకు పరుగుబెట్టావురా" అన్నాడు గుర్రుగా.

"మీరనుకోలేదు బాంచెను ఎవరో దొంగలను కొని భయమేసి పరుగుబెట్టిన" అన్నాడు. అంటునే అంతవరదాకా పడిపోయిన వాడల్లా లేచి కూచున్నడు.

"అరె లంజకొడుకా, అర్ధరాత్రిదాక దొంగలెక్క చీకట్ల తిర్గేటోడివి. మమ్మల్ని దొంగలను కొని పారిపోయినావురా" అంటు కర్రతో మోకాలు మీద పొడిచిండు.

"ఏదేవవో సక్సలె టు నా కొడుకె" అన్నాడింకొకడు దిర్ష్టంతీస్తూ.

"లేకుంటె గీ అర్ధరాత్రి పూట గీ చీకట్ల ఎందుకు తిర్గుతున్నావురా" మరొకడు.

"లేదు బాంచెను పట్నంనుంచి తిర్గివస్తున్న ఇగ్గో అంతలావైతే నా నెంబర్ బిల్లా చూడుండ్రి కాకుంటే బాయి మీదకు పోయి అడుగుండ్రి" అన్నాడు బతిమాలె ధోరణిలో. నడుం క్రింద చెయ్యివేసి కూచుండ బెట్టాడొకడు. దాహంతో గొంతు పిడుచ కట్టుక పోయింది. మారు మాటలేక నీళ్ళు కావాలన్నట్టుగా సైగ చేసిండు. వొళ్ళంత పచ్చిపుండు తీర్గ ఉంది. శరీరంలో ఏ అవయవంకా అవయవం ఊడిపోతున్నట్టుగా తోచింది.

మూలకున్న కుండలోనుండి ప్లాస్టిక్ గ్లాసుతో నీళ్ళు తెచ్చి నోటికాడ పెట్టాడొకడు. రెండుగుక్కల నీళ్ళు కడుపులో పడేసరికి కొంతసోయికొచ్చిండు. "నేను ఎక్కడున్నా" అంటూ గాబరాపడిపోయి అటు ఇటు చూసిండు కుడివైపున్న బ్యారక్స్ లోనుండి సెంట్రియ్యాటిలో ఉన్న పోలీసువాడు కనిపించిండు.

భయం, బాధతో అతనికి కళ్ళపొంటి నీళ్ళు కారినయి.

చంద్రయ్య ఓదార్పుగా తలమీద చెయ్యేసి, "ఏడ్వకన్నా ఎందుకేడుస్తావు. మేమంతాఉన్నాంకదా. నువ్వేమి భయపడకు" అన్నాడు, అతని కళ్ళు ప్రశాంతంగా ఉన్నాయి. ఆ కళ్ళలో ఎటువంటి క్రోధం, ద్వేషంలేదు. నెమ్మదితనం ఉంది. ముందు మునుపటికంటె చాల తీసిండు. కోల మొఖంలో కండ్లు లోతుకు పోయిఉన్నాయి.

చంద్రయ్య చేతిలో మొఖం పెట్టి ఏడ్చిండు రాములింగు. ఆ ఏడ్పులోకి తనను ఎలా పట్టుకొచ్చింది చెప్పుకొచ్చిండు. పట్టుకొచ్చిన తర్వాత అదేరాత్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి ఇంటరాగేషన్ పేరిట సోయి సోయి తప్పేంతవరకు వొళ్ళను హూనం చేసింది. లీలగా గుర్తున్నదంత చెప్పుకొచ్చిండు.

"ఏడ్వకు. ఏడ్చి ఏం లాభం. దెబ్బలు కొట్టిండ్లనా, మనం రోజు బాయి పనిల ఇంతకంటె ఎక్కువ దెబ్బలు తింటన్నం. కాళ్ళు చేతులు తెగిపోలు మనతోని

గ్యాస్ సెటోళ్ళు ఎంతోమంది, తొంటోళ్ళు కుంటోళ్ళు కాలేదు. ఎంతమందిని బొగ్గు బాయి మింగేయలేదు. జండల క్రింద బొగ్గు పెల్లల క్రింద కాళ్ళు చేతులు తెగిపోయి తలలు పగిలి ముక్కలు ముక్కలైన ఎంతమంది మాసతోటి కార్మికులను తట్టల్లో ఎత్తుకొని బయిటికి తీసుకరాలేదు. అట్లా సచ్చినా మనం భయం పడ్తున్నామా.

మళ్ళీ పోయి పన్జేస్తనే ఉన్నం. ఇట్లా చావు బ్రతుకు ఎరగకుండా పన్జేస్తే మనం సంపాదించు కున్నదేమున్నదీ. అప్పులు, రోగాలు, అర్థాంతర చావులేనా. ఎందుకు మన బ్రతుకు - ఇట్లున్నదని మనం ఆలోచన చేస్తాన్నం. మన మీద జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తున్నాం. అగ్గో అది మనతప్పయిపోతాంది. ఇంత రదాక చాటుమాటున దెబ్బకొట్టెటోడు ఇప్పుడు నేరుగానే కొడ్తాండు. పోలీసులను దిచ్చిండ్లు. పిచ్చికుక్కల తీర్గ వాళ్ళు మన బాపులమీదికి సచ్చి మన ఇండ్లల్లకు వచ్చి నానా హంగామా చేస్తాండ్లు. ముసలి ముతక లేకుండా పట్టుకొచ్చి, గొడ్లను బాదినట్టు బాదుతాండ్లు మన ఆడోల్లమీద చెయ్యి చేసుకుంటాండ్లు. మన గుడిసెలు పీకి కాలబెడ్తాండ్లు మన పొల్లగాల్లను పట్టుకొచ్చి చిత్రహింసలు పెడ్తాండ్లు," కోపంతో అతని గొంతు వణికింది. అతని మాటలు తడబడ్డయి అయినా అతనింకా మాట్లాడసాగిండు. "వాళ్ళ చేతుల్ల తుపాకులున్నయి. వాళ్ళ చేతుల అధికారమున్నది. వాళ్ళ ఇష్టారాజ్యం నడిపిస్తాండ్లు, కష్టం చేసే మనలాంటి వేలాది కార్మికులను కర్షకులను అణచటం కోసం, తిసమర్గి కొవ్వపించిన దోపిడి దారులు మన గుండెలకు తుపాకులు ఎక్కుపెట్టి మనల్ని అణచాలని చూస్తాండ్లు మనం న్యాయంకోసం పోరాడు తున్నాం. వాళ్ళు మనపై అన్యాయం, దురాక్రమణ, దుర్మార్గం చేస్తాండ్లు, దాన్నింక మనం ఎంత మాత్రం సహించం" సెంట్రిప్యాటీలో ఉన్న ముసలి పోలీసువాడు కాళ్ళు తాడించుకుంటు, లాకపు ముందుకొచ్చి, "క్యారేలాకపు రూమ్‌లోకుడా మీటింగ్ పెట్టిండ్లా సర్కిల్ వచ్చే వేళయింది. కాముష్‌గా కూచోండ్లిలేకుంటే వాడు నా మీద కస్సుబుస్సు లాడతడు మీ తాపులుసాపు చేస్తడు", అన్నాడు ఎడమ చేత్తో తుపాకి పట్టుకొని కుడిచెయ్యిని గాల్లోకి ఆడించుకుంటు హెచ్చరిక చేసిండు.

"ఏం ఎందుకు ఊకోవాలి మేం ఏ నేరం చేసినమని మమ్మల్ని ఈ తీర్గ గోసపెడ్తాండు".

959

"ఇక వావొచ్చి పీక్కునెదేందీ", గుణిశిండు మరొకడు ఇంకొకడు మళ్ళేదో అన్నడు.

చంద్రియ్య వాళ్ళను వారించి, సెంట్రి నుద్దేశించి, "నువ్వెందుకు భయపడ్తవు మేం మాట్లాడినా మాట్లాడకున్నా మీ సర్కిల్ చేసేది చేస్తడు. ఈ తన్నులు, గుద్దులు, కేసులు మాకెట్లాగు తప్పవు. ఇక మేం దానికీ భయపడాలి మేం ఏం తప్పు చెయ్యలేదని మాకెకాదు నీకు తెల్సు బహుశా మీ అధికారికీ కూడా తెల్సేఉంటుంది. కాకుంటే అధికారం కోసం, ప్రమోషన్లకోసం పాకులాడుతు దొంగలకు, మనిషి రక్తాన్ని రుచిమరిగిన దోపిడి దార్లకు కక్కకాపలా కాస్తున్నాడు", అన్నాడు.

"కుక్కలక్షణం అంతె కదామరి" మధ్యలో ఒకడు కల్గజేసుకొని.

సెంట్రి ఇబ్బందిగా కదిలిండు ఏదో అందామని నోరు తెరిచిన వాడల్లా, చంద్రియ్య మాటలు మళ్ళీ వినబడేసరికి నోరు మూసుకున్నడు.

మేం ఆ దోపిడీదారులకు వ్యతిరేకంగా ఆ దొంగలకు వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడుతున్నాం. మాకు తెలుసు దోపిడిని అంతం చేయాలన్న దోపిడిదారులను లేకుండా చేయాలన్నా, మేం పోరాడకతప్పదు. మా పోరాటంలో ఇలాగె ఈ దోపిడి దారుల పెంపుడు కుక్కలు మొరగటం సహజమె, కరవటం సహజమె. మేము దోపిడి దారులను అంతం చేయాలను కున్నప్పుడు ఈ పెంపుడు కుక్కల సంగతి కూడా చూడాల్సిందే మరి.

సెంట్రి ఎందుకో యిబ్బందిగా కదిలి ఏదో మాట్లాడిండు ఆ మాటలేవి పెదవులను దాటి బయిటికి రాలదు. అతను మారు మాట్లాడకుండా తిర్గి తన యధా స్థానంలోకి పోయి నిలుచున్నడు.

లాకపు రూంలో కాసేపు ఎవరు ఏం మాట్లాడలేదు.

ఆ మౌనాన్ని భంగపరుస్తూ రామలింగు, "చంద్రన్నా, నిన్నా బాయికాడ నుంచి, ఇటునుంచి ఇటె తీసుకొచ్చిండ్లా" అంటూ అడిగిండు.

చంద్రయ్యకు శాంతంగా నిన్న తనను అరెస్టు చేసిన సంగతి గురించి చెప్పుకొచ్చిండి.

960

మ్యాన్‌వే రైటర్ మేనేజర్ని కలువుమని చెప్పింది కదా, ఇక అక్కడనుండి కాలరీ మేనేజరు రూమ్‌కు పోయిన. నేను పోయేటాల్కె కాలరీ మేనేజరు గగ్గర సర్కిల్ ఇన్‌స్పెక్టరు వెంకట్ రెడ్డి, రివిజనిస్టు లీడరు భాస్కర్‌రావు కూడ ఉన్నరు. అంతవరదాక ఏదో గుసగుస లాడుతున్న వాళ్ళు, నేను పోయేసరికి తేలుకుట్టిన దొంగలతీర్గ చడిచప్పుడు చేయకుండా ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంట కూచున్నరు. లోపలికి పోయిన నన్ను చూసి కాలరీ మేనేజరు బెల్‌కొట్టి పియ్యోగార్ని పిల్చిండు. ముసలి పియ్యో ఏదో కాగితాలు తెచ్చి ఇచ్చిండు. అవేంటో నాకు అర్థం కాలె. కాలరీ మేనేజరు ఆ కాగితాలను క్రింది మీదికి ఒకసారి చూసి, " ఇగో ఇవి తీసుకో " అని నా చేతికియ్య వచ్చిండు. అధికారికంగా "ఏంటది ?" అన్న అడికి,

"నిన్ను సర్వీస్‌నుండి డిస్మిస్ చేస్తున్నాం. అదె లెటరు," అన్నాడు నిర్లక్ష్యంగా ఇకనాకు మాతిపోయింది. తీస్కుంటానూ వద్దు అని గుంజాటన పడ్తాంటనె సర్కిల్ ఇన్‌స్పెక్టరు నావైపు కోపంగా చూసి, " మేనేజరుగారు చెపుతుండు తీస్కోరా " అంటూ గుడ్లెర్ర జేసిండు.

ఆ ముసలి బెదిరింపులకు భయపడేందుకు ఇక్కడ ఎవరులేరనుకొని " కారణం లేకుండా మీ ఇష్టమొచ్చినట్లు డిస్మిస్‌చేస్తె నేనెట్ల తీస్కుంట " అన్నను.

" కారణాలన్ని అందులో ఉన్నాయి. తీరిగ్గా ఇంటికిపోయి చదువుకో " అంటూ సర్కిల్ మళ్ళీ జోక్యం చేసుకున్నడు.

నాకిక కోపం ఆగలె. " మేనేజుమెంటుకు వర్కరుకు సంబంధించిన విషయంలో మీ జోక్యమేమిటో నా కర్థం కావటం లేదు, " అన్నాను.

" అర్థం చేయిస్త బిడ్డా తొందరపడకు, "

అంటు గుర్రుగా నాకేసి చూసి కుర్చీలో అటు ఇటు కదిలిండు.

తీరా ఆ లెటరు తీసుకొని చూస్తె ఏముంది. ఆర్నెల్ల కింద ఎప్పుడో బాపుల గురించి మనం సమ్మెచేస్తె ఆ సమ్మె జరగటానికి ప్రధాన కారణం, ప్రోత్సాహం నేనేనని ఆ సమ్మె మూలంగా ఏర్పడ్డ ఉత్పత్తి కష్టానికి నేనే కారణమని ఇంకా ఏదో

ఏదో నలభై సేజీల భాగోతం రాసి పై కారణాలవల్ల ఫలానా సెక్షన్ క్రింద డిస్మిస్ చేయనైనది అని ఉంది, " అన్నాడు.

" ఆ సమ్మెకు నీవొక్కనివి ఎట్లా కారణమైతావు. అందరం అనుకొని చేసిందైనాయె." రావి లింగు, చంద్రయ్య మాటలకు అడ్డపోయిండు.

అక్కడ వింటున్న మిగతావారంతా "నిజమేకదా" అన్నట్టు తలలు తలలు ఆడించిండ్లు.

" అదె నేనన్నా. సరె సమ్మె చేయటానికి నేనే కారణమని మీరంటె కాదు. ఆ సమ్మెలో పాల్గొన్న ఏ కార్మికున్ని అయినా పిల్చి సాక్ష్యం ఇప్పించండి నేను చెప్పితే సమ్మె చేసిండ్లో లేక అందర కార్మికులు అనుకొని చేసిండ్లో మీకే తెలుస్తుంది. ఒకవేళ ఏ కార్మికుడైనా సమ్మెకు నేనె కారణమని చెప్తె, మీరు చెప్పినట్టు చేయటానికి నేను సిద్ధం," అన్నాను.

నా మాటలిని, ఎర్రటి మచ్చలున్న మొఖమంత మరింత ఎర్రొబడి పొంగా పెద్దగా గొంతు చించుకొని అరవసాగిండు. "మాకు కావల్సినంత సాక్ష్యం ఉంది. ఏమండి పీడరుగారు ఆ రోజు సమ్మె, యూనియన్ నాయకులు మీరు చెయ్యలేదు మరి అటువంటప్పుడు ఎవరు చేయించిండ్లంటరు"? అన్నట్టు లీడరు మొఖంలోకి చూసిండు.

అంతవరదాకా ఒక్క మాటయినా మాట్లాడని లీడరు నాకేసి చూడకుండానే ఎదో జ్ఞాపకానికి వచ్చినట్టు, "ఆ... ఆ... అప్పుడు సమ్మెకి మేమేమి సమ్మెనోటీసులు ఇవ్వలేదు మేం ఎప్పుడన్న సమ్మె చేస్తె బాహాటంగా, లీగల్‌గా, సమ్మె నోటీసులు ఇచ్చి మరి చేస్తమండి మాకు ఇటువంటి చాటుమాటు పనులు చేతకావండి" అన్నాడు, కుడిచేత్తో మెడ మీద నరాలను తీరుకుంటు,

"విన్నావుకదా యూనియన్ వాళ్ళు చేయనప్పుడు ఇక సమ్మె చేయించిందెవరు, అంటె మీరె, రాడికల్స్" అఖరి మాట కోపంతో వొత్తి పలుకుతు.

సర్కిల్, లీడర్, ఇద్దరు అవునన్నట్టుగా తలాడించిండ్లు.

నాకిక వొళ్ళు మండి పోయి, "అవును మేం రాడికల్స్‌మే మాకు అప్పుడు అన్యాయం జరిగింది. దాన్ని వ్యతిరేకించటానికి కార్మికులంత సిద్ధమయ్యి సమ్మె చేద్దామన్నరు, అందరం బాగా ఆలోచించి సరే అంటె సరే అనుకున్నం అందరితో

పాటు నేను పాల్గొన్నాను. ఆ సమ్మెకు నేనే కారణం అనటంలో అర్థంలేదు అసలు కారణం మీరు, అంటే మేనేజిమెంటు కార్మికులకు "జామ్"లు సప్లయి చేయాల్సిన బాధ్యత మీది. మీ పని మీరు సక్రమంగా చేయలేదు. అదేపాయెనని మేమే అక్కడిక్కడ తుంటలు ఏరుకొని పని చెలాయిస్తుంటె, అలస్యమైందని మాతోటి పన్జేసె కార్మికునికి డిస్మిసల్ చార్జిషీట్ ఇవ్వటానికి సిద్ధపడ్డరు. తప్పు చేసేది మేనేజిమెంటు, శిక్ష ఏమో కార్మికునికి ఇదేం అన్యాయమని మేమంత వ్యతిరేకించి సమ్మె చేసినం. అందరితో పాటు నేను కల్సినా ఇందులో నా ఒక్కని ప్రమేయమేముందీ ఆ రోజు సమ్మె చేసినందుకె డిస్మిస్ చేయదల్చుకుంటె ఆ రోజు సమ్మెలో పాల్గొన్న కార్మికులందర్ని డిస్మిస్ చేయండి. మీరు అధికారులు కదా అని ఇష్టమొచ్చినట్టు ఎవర్నిపడ్తె వారిని ఏదో కాగితం ముక్క చేతికిచ్చి డిస్మిస్ చేస్తానం. ఇక పన్లోనుండి ఎల్లిపొమ్మంటే ఎల్లిపోవటానికి నేను సిద్ధంగాలేను", అంటు కోపంగా కాగితాన్ని టేబుల్ మీద విసిరి వెనక్కి తిర్గి వచ్చేందుకు సిద్ధపడ్డా.

"సిద్ధంగా లేకుంటే నువ్వు ఏం చేసుకుంటవో పోయి చేసుకో, కోర్టులో కేసు పెట్టుకుంటవో, సమ్మెలే చేసుకుంటవో పోయి చేసుకో ముందైతే ఆ కాగితం తీసుకొని బయటికి నడువు" అన్నాడు, కోపంగా కుర్చీ లోంచి లేచి.

ఇక అక్కడ ఏం లాభంలేదనుకొని బయట పడేందుకు వెనక్కి తిర్గి ఒక్క అడుగు, వేసానోలేదో, సర్కిల్ కుర్చీలోంచి లేచి వచ్చి హఠాత్తుగా నారెక్క పట్టుకోని, అటు ఎటు పోతనవు, ముందు స్టేషన్‌కు పద, అంటు గుంజేసి పోలీసులను పిలిచి లాక్కొచ్చి వ్యాన్‌లో కూసుండ బెట్టుకొని ఇగ్గో ఇక్కడికి తీస్కవచ్చిండ్రు, అంటు ముగించిండు.

"ఇక ఆ తర్వాత" అంటు రామలింగు చీలి పోయిండు.

చంద్రయ్య ఏం బదులు పలకలేదు.

"అంతా మామూలె మా అందరికంటె దెబ్బలు ఎక్కువనె కొట్టిండ్లు అయినైతే ఎట్ల భరించిండోకాని, నేనైతే ఆ దెబ్బలకు పిడాతపాణం వదలకోన్న". అన్నాడు పక్కన కూచున్న బర్రి బక్కని యువకుడు.

రామలింగు బాధగా నిట్టూర్చి, "మాకు నిన్ను అరెస్టు చేసిన సంగతి తెల్వక

పాపమే ఏమో ఎందుకు పిల్చాడో ఏమో అనుకుంటిమి బాయి దొరలు మరి చెల్లింపు కుంటాండ్లు "నిజమె" అన్నారెవరో.

అడ్డం ఆరు అడుగులు నిలువు పన్నెండు అడుగులున్న ఆ యిరుకు లాకప్‌లో మొత్తం పదహారు మంది ఉన్నారు.

దాదాపుగా కొద్ది హెచ్చు తగ్గులతో అందరి పరిస్థితి ఒక్కలాగే ఉంది పన్నెండు సంవత్సరాల ,సీను నుండి తలంతా నెరిసిన ముసల పోషాలు వరకున్నరు.

పోలీసులు కొందరికి రాడికల్స్ అని ముద్ర వేస్తే మరి కొందర్ని వారిని ఆశ్రియమిస్తున్నారని, అన్నం పెడ్తున్నారని తీసుకవచ్చిండ్లు ముసలి పోషాలు కొడుకు నక్సలైటని ఇంటి మీద దాడి చేసైవాడు దొరకలేదని కండ్లు కూడా సరిగా కనిపించని పోషాలును తీసుకొచ్చి లాకప్పులో వేసిండు. అతనికిదంతా ఏం తెలియదు పాపం నాల్గురోజులనుండి పోలీసులు పెట్టిన ఉడికీ ఉడకని నీళ్ళచారు కలిపిన భోజనం పడక రెండు సార్లు వాంతి చేసుకున్నాడు. అసలుకె ముసలి ప్రాణం దాంతో మరింత నీరసించిపోయాడు. ఎన్నో ఏండ్లుగా మొద్దుబారి పోయిన అతని శరీరంలాగే అతని ఆలోచనలు కూడా మందగించినయి. ఈ పరిస్థితిని అతను అర్థం చేసుకోలేకపోయడు అతనింత ఆలోచించినా తన కొడుకేం తప్పు చేసాడో అర్థంకాలేదు. చివఃకి పోలీసు లెందుకు తన్నిలా ఇబ్బంది పెడుతున్నది అర్థంరాలె అతనికి అలలు అలలుగా తను బ్రితికిన బ్రితుకు గుర్తుకొచ్చింది. ఎక్కడో పచ్చపొలాలు అరక ఊరు ధొం ఎట్టి మాదిగ బ్రితుకు చాలిచాలని గడకముద్దలు కలగాపుల్గగంగా కన్పించసాగినయి. మళ్ళి అంతలోకే ఏదో అందోళన సమ్మెలు కొట్లాటలు పోలీసులు గుర్తుకొచ్చిండు జీవితంలో ఎన్ని ఆటు పాట్లు తిన్నాడని వెనక్కితిర్గి చూసుకుంటె అదంతా ఒక పీడకలలా గుర్తుకు రాసాగింది. చివరికి ఎట్టి బతుకు బతక లేక కొడుకు కాలనీలో పన్చేస్తాం దని తెల్సినా బ్రితుకిల్లకున్నా అతను ఊరు విడిచి కాలు బయట పెట్టలేదు. పుట్టి పెరిగిన ఊరి మీద మమకారం కాళ్ళు చేతులు అడినంత వరకు చావలేదు. కండ్లు సరిగా కానరాకున్నా కట్టె చేత పట్టుకుని దొర పశువులను కాసిండు. ఓః రోజు అడివిలోకి పశువులను తోలుకపోతే కండ్ల సరిగా కానరాని పోషాలు కండ్ల కప్పి మాంచి వయసులో ఉన్న లేగ దూడ, పులి కొట్టింది దాంతో దొర మండిపడి ఫస్లొంచి

సేసుడేకాదు సచ్చిన లేగదూడ క్రింద ఏడుకు ఇవ్వాల్సిన కూలి కూడ ఇవ్వలేదు. ఇక దాంతో తిండికి కటకట అయి బుక్కెడు కూడు కోసం పుట్టిపెర్గిన ఊరి మీద మమకారం చంపుకొని కాలనీలో పన్జేస్తున్న కొడుకు దగ్గరికొచ్చింది గుర్తుకొచ్చింది. ఆ తర్వాత ముసలి పోషాలుకు ఏం జ్ఞాపకం రాలేదు. ఎదురుగా ఉన్న రామలింగును చూసేసరికి ఎందుకో అతని కొడుకు రాజం గుర్తుకొచ్చిండు. మాట పలుకు లేకుండ వచ్చి దగ్గరగా కూసున్నడు పులుకు పులుకున చూస్తూఉండి పోయిండు. ఉండి ఉండి అతను తన బొక్కెనోరు తెరచిండు.

అంత వరదాక వాళ్ళల్లో వాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్న వాళ్ళల్లా ముసలాయెన నోరు తెరిచేసరికి వాళ్ళంత ఆశ్చర్యపోయారు, ఎందుకంటే ఈ నాల్గురోజుల్లో ముసలి పోషాలు మాట్లాడిందేమీలేదు ఎవరన్నా ఏదన్నా అడుగుతే అవునోకాదో అనేందుకు అ.....హా......అనటం తప్ప మరో మాట మాట్లాడి ఎరగడు. చివరికి పోలీసోల్ల ప్రశ్నలకు కూడా అవే జవాబు ఇక దాంతో వాళ్ళు విసిగిపోయి. తీసుకొచ్చి లాకప్పులో వేసిండ్లు అప్పటి నుంచి ఓ మాట లేదు. ఇక ఆ ముసలోన్ని గురించి పోలీసోల్లు పట్టించుకున్నాడలేదు.

పోషాలు మాట్లాడసాగిండు ఒక్కొక్కమాటే అవీ కూచినట్టు "ఊరిమీద మహమ్మారి పెద్దతల్లి అయింది. బిడ్డా దానికంట్ల నజరుగా ఏమల్లందర్ని మింగేస్తోంది. ఇండ్లకు ఇండ్లనెకా లేచి యిస్తోంది. ఊళ్ళకు ఊళ్ళే పోతనయి. అంత ఆసం అగన అయిపోకండ్లు పెద్దతల్లి పోవాలంటే పెదదేవరకు కొలువాలి. పెద్ద దేవరను కొలవా లంటే బలికావాలి బిడ్డా "బలి" అన్నాడు. ఎటు చూసుకుంటూ ఆ మాటలను వాళ్ళకు అర్థమైయిందో ఏదో కూడా అతను పట్టిరాసుకోతె.

ముసలోడు ఏదో అన్నడనుకున్నరు వాళ్ళంతా ఒక్క చంద్రియ్య "నిజమే పెద్దయ్యా" అంటూ తలాడించి గునిశిండు.

అంతలోకి జీబు చప్పుడైంది ఆ చప్పుడిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వస్తున్నాడని గ్రహించారంత ఎవరేం మాట్లాడలేదు. ఎవరి ఒళ్ళే మళ్ళీ హనం కాపడం స్పృహలేని పరిస్థితిలో తీసుకొచ్చి లాకప్పులో పడేయటం ఇదేం కొత్తకాదు. అందుకే వాళ్ళంతా ఒక విధమైన భయంతో బిగిసిపోయిండ్లు. రామలింగుకు పట్టకపోయిన రాత్రి ఇంటి

కాడ రామలింగు భార్య రాజమ్మ ఇద్దరు పొల్లగాండ్లతోని ఒక్కతే ఉంది. చిన్న గుడిసె ముందు కాస్త ఖాళీ స్థలంలోనే వాకిలి... వాకిట్లో అంటేనే బొగ్గుపొయ్యి ఉంది. చీకట్లో బొగ్గుపొయ్యిలోని నిప్పుగల్లలు ఎర్రగా నిగనిగలాడుతున్నాయి. పొయ్యి మీదున్న కుండలో నీళ్ళు సలసలకాగుత ఆవిర్లు చిమ్మరావుంది. అయన వచ్చేటాల్లకు ఎట్లాగు అర్ధరాత్రి వుతుందని గుడిసెకున్న రేకు తలుపుగొళ్ళెం వేసి నేలమీద చాపపరుచుకుని దానిమీదో పాత చీర వేసుకుని నిదురపోయింది. అలా నిదురపోయిన రాజమ్మకు హఠాత్తుగా ఓ అర్ధరాత్రి తెలివి వచ్చింది. గుడిసెలో దీపపు గుడ్డి దీపం గాలికి రెపరెపలాడుత గుడిసంత మసక వెలుతురు చిమ్ముతూ ఉంది ఒక వైపు నులక మంచంలో అడ్డందిడ్డంగా నిదురపోతూ ఇద్దరు పిల్లలు కనిపించిండు ఆయనింకారాలేదు. అంటే వచ్చి యాల్ల కాలేదేమో అనుకుని మళ్ళీ నిదుర కుపక్రమించెదల్లా ఎందుకో అనుమానం లేచి యాల ఎంతయిందో ఏమో అనుకుంటూ గుడిసి తలుపు తీసి బయటకు వచ్చింది. ఊరంతా సద్దుమనిగి చాలసేపయినట్టుంది. ఏ అలికిడి లేదు. ఆకాశంలోకి చూసింది తూర్పున గోరుకొయ్యలు కనిపించినయి. వాటిని చూసేసరికి ఆమె భయంతో వణికింది. గొరుకొయ్యలు పొడిచినయంటే ఇం ణామైతే తెల్లారుతది ఇంత రాత్రి దాక ఆయన రాలేదంటే ఆమె మనసు కీడు శంకించింది. కళ్ళ వొంటి నీళ్ళు కారినయి. ఆమె గుండెలో హఠాత్తుగా రాయిపడ్డట్టయింది. ఏమయింది ? ఆయనెందుకు ఇంత రాత్రిదాకరాలేదు. ఎప్పుడు ఇంత రాత్రిదాక రాకుండా ఉన్నది లేదు. ఎందుకురాలేదు ఇంత రాత్రి ఎవర్ని అడగాలి అని ఆమె గాభరాపడిపోయి కాసేపు ఇంట్లకు వాకిట్లకు తిర్గింది, పక్కింటి మల్లన్నది ఆయనది ఒక్కటే షిఫ్టు మల్లన్న వచ్చిండోలేదా. ఆయన్ను అడుగుత ఏ సంగతి తెల్వవచ్చు ఇంత రాత్రిపోయి లేపాల్నా వద్దా ? గుంజాట పడ్తానే వాకిట్ల దడి లేసుకొని పోయి పక్కింటి వాళ్ళ తలుపు తట్టింది "మల్లన్నా ఓ మల్లన్నా పిలిచింది మంచి నిదుర ఉన్నారేమో ఎవరు మాట్లాడలేదు." "ఈ రమ్మ వదినా ఈ రమ్మ వదినా" అంటూ మల్లయ్య భార్య పిలిచింది.

"ఎవరు" అంటునే మల్లన్న తలుపు తీసి వాకిట్లోకి వచ్చిండు.

"నేనె అన్నా" అంది దాదాపుగా ఏడుపు గొంతుకతో

"రాజక్కా నువ్వా చెల్లె ఎమైంది" అన్నాడు అతను కంగారుపడత.

"సెకండ్ షిఫ్టుకు పోయినాయన ఇంకారాలేదు. ఎందుకో ఏమో నాకు భయంగా ఉంది" అంది.

మల్లయ్య తేలిగ్గా నిట్టూర్చి "ఎందురాలెదో ఏమో చెల్లె బాయి మీద అయితే అంత బరాబరి ఉంది. బహుశా అలస కొచ్చి అక్కడే పన్నడో ఏమో" ఇంత దూరం ఎం నడిచి పోవాలని అన్నాడే. అవో అన్నాడె కాని అతనికి అనుమానంగానే ఉంది. ఎందుకరాలెదబ్బా అని శంరమ్మ వచ్చి గల యల్ల నిలుచున్నది.

"ఇదివరకెప్పుడు పనిపోయినోడు రాకుండాలేడన్నా మరిప్పుడు ఎందుకు రాలేదో ఏమో ఆమె గొంతులో సన్నగా ఏడ్పు వినిపించింది.

"నువ్వేమి ఫికరు పడకు రాజక్క ఇంకో గంటా రెండు గంటలో అయితే తెల్లారతది నేను బాయి మీదికి తెల్సుకున్నగాని నీవు పోయిపండుకో !! అన్నడు.

రాజమ్మ అక్కడి నుంచి ఇంట్లకి వచ్చింది ఆమె కంటి మీద రెప్పపడలేదు, ఆమె ఎప్పుడు తెల్లారుతదా అని గడియలు లెక్కపెట్టు కూచుంది. మాటి మాటికి బయటికొచ్చి వెలుగు వచ్చిందో లేదోనని చూస్తుంది.

ఉదయం ఐదుగంటలకు ఎందరో పెద్దగా శోకం పెట్టినట్టు మొదటి విజిల్ వినిపించింది అప్పుడు మల్లయ్య రామలింగును వెతకటం కోసం బయలుదేరి మొట మొదట రామలింగు గాంగులో పన్జేసె ఫకీరయ్య ఇంటికి పోయిండు. అప్పటి[illegible] ఫకీరు లేవలేదు. ఆయన్ను లేపి అసలు సంగతి ప్రస్తావించేసరికి ఫకీరు నిదరమొ[illegible] ఆవలించి చిన్న పోసల్లాంటగడ్డాన్ని తేరుకొని "అదే ఎందుకురాలే అని ఆశ్చర్య[illegible] రాత్రి ఇక పైకి ఎక్కుతమనకునే టాల్లకు ట్రాకలైన్ సరిగాలేక బర్తీలు ప[illegible] కొట్టినయి. వాట్ని మళ్ళి నింపే సరికి కాస్త ఆలస్యమైంది. అందరం పూగ[illegible] ఎక్కినం వెంకటస్వామి రామలింగు ఇద్దరు కల్సి ఇంటి దారిపట్టంగ నేను చూ[illegible] మరి ఇంటికెందుకు రాలేదు.." అన్నాడు.

"వెంకటస్వామి అంటే" మల్లయ్య అడిగాడు "రామలింగు పైలుదారు ఇద్దరు కల్సి బయలుదేరిండ్లు ఆయన్ని అడుగుత ఏ సంగతి తెలుస్తది" ఫకీరు

"ఎక్కడుంటడ" మల్లయ్య బూడిదగడ్డ బస్తిలని తెలుసుకొని వాని గుడిసి ఎక్కడుంటదో నాకైలే పూరాగ తెల్వది" అన్నాడు ఫకీరు చేతు వెల్లలు కంవే

అక్కడ నుంచి మల్లయ్య బూడిదగడ్డ బస్తీ కి పోయిండు. ఆ యిల్లు ఈ ఇల్లు అడుక్కుంటు మొత్తానికైతే వెంకటస్వామి ఇల్లు దొరకబట్టిండు.

మల్లయ్య చెప్పిన మాట విని వెంకటస్వామి అరె మేం ఇద్దరం కల్సి రోడ్డుదాక వస్తిమి అక్కడ నుండి నేను మా బస్తీ కొచ్చిన రామలింగు ట్రాక్ లైను ప్రక్క నుంచి కాలిబాటన పోయిండు. ఎటు పొయిండబ్బా పోయి ఎతుకతం పా" అంటు అతను కూడ మల్లయ్యతోని బయలుదేరిండు బస్తీ కి వచ్చె కాలబాట వెంబడి వెల్కుంట బయలు దేరిండు మొదటి షిఫ్టులకు పోయే కార్మికులు అప్పుడికె బాయిలమీదికి దారి పట్టిండు. తూర్పున వెలుగు రేఖలు పొడుచుకొస్తున్నయి. తిర్గి తిర్గి వాళ్ళు అండర్ బ్రిడ్జ్ కాడికి వచ్చిండు. ఒకరి మొఖాలు ఒకరు చూసికుంటూ ఎవరేం మాట్లాడ్తలేదు. వెంకటస్వామికి చాయ్ హోటల్ ముందు హన్మంతరెడ్డి కనిపించిండు. ఆయన్ను చూసేసరికి ప్రాణం లేచివచ్చినట్టయింది. ఆయన వాడ మీద పెద్ద మనిషిని కష్ట సుఖం తెల్సినవాడని వీలైతే నల్గురికి మేలు చేయాలని చూసి బాపతేగాని కీడు మాత్రం తలపెట్టడని ప్రీతి ఆయన దగ్గరికి పోయి వెంకటస్వామికి రామలింగు కనిపించని విషయం ప్రస్తావించిండు.

మొదట స్వామి చెప్పింది సాంతంగా విని అతనికి ఎటు పాలుపోలె ఈ మధ్య రాత్రి పూట డ్యూటీ నుండి తిర్గి వచ్చె వాల్లను పోలీసు పట్టుకపోతున్న సంగతులు అతనికి ఆ నోటా ఆ నోటా విన్పిస్తుంది. అదే యాదతాని "బహుశా రాత్రిపూట వస్తాంటే పోలీసులు పట్టుక పాయారేమో ఎందుకైనా మంచింది పోలీసుస్టేషన్‌కు పోయి తెల్సుకొండ్లి ఉంటే అక్కడ ఉండవచ్చు లేకుంటే తప్పిపోయి నట్టైయినా రిపోర్టు ఇవ్వవచ్చు "అంటూ సలహా చెప్పిండు.

ఆయన మాట నిజమే అన్పించింది. "సరె అక్కడికి పోయి వస్తాంరుద" అన్నడు వెంకటస్వామి మల్లయ్యతోని.

మల్లయ్య కొద్దిగా ఎనక ముందాడిండు పోలీసులతోని యవ్వారమంటె పాముతోని చెలగాటు ఆయన నలుబై ఎండ్ల బ్రతుకుల ఎప్పుడు పోలీసుస్టేషన్ పోయిన పాపాన పోలేదు. దాంతో తప్పించుకునేందుకన్నట్టుగా "నువ్వో పోలీసు

స్టేషన్‌కు పోయి పాపాన పోలేదు. దాంతో తప్పించుకునేందుకన్నట్టుగా "నువ్వోసారి పోలీసుస్టేషన్‌కు పోయి చూసిరా ఇంటికాడ రామలింగు భార్య ఎంత వైరాన పడిపోతుందో నా కోసం ఎదురు చూస్తాంది కావచ్చు పోయి ఏ సంగతి చెప్పాలి కదా" అన్నాడు.

వెంకటస్వామికా మాటలనే సరికి కోపం నొచ్చిందె "అంత పిరికోడివతై నువ్వేం బ్రితుకుతవు వాళ్ళేమన్నా చంపుక తింటరా" అన్నాడు.

అట్లయితే అన్నాడు కాని పోలీసుస్టేషనుకు పోవాలంటె ఆయనకు కూడా భయంగానె ఉంది. కాకిబట్టలోల్లు ఈ మధ్య మరి చెల్లించుకుంటాండు ఓ వరస వాయిలేదు న్యాయం అన్యాయం లేదు. ఊళ్ళకు ఊళ్ళను వాడలకు వాడలను తోలుక పోయి పందుల సంఖ్యల గొడ్డును బాదినట్టు బాదుతొండ్లు ఇదేం మని అడిగేటోడు కరువైండ్లి మొన్నటికి మొన్న అదేదో బందు జరిపిండ్లని వాడమీదికొచ్చి వాడలోని మొగోల్లందర్నీ తీస్కపోయి వారం రోజులు చావు బతుకు ఎరుగక తన్నిన సంగతి గుర్తుకొచ్చింది. అప్పుడిదో అదృష్టం బాగుండి ఆ రోజున స్వంత ఊరుకుపోబట్టి తప్పిపోయిండు లేకుంటె తనకని అయ్యేది అనుకున్నాడు.

మల్లయ్యేం మాట్లాడక పోయేసరికి "వెంకటస్వామికి మళ్ళీ ఇలా అన్నడు" అంతగనం భయమైతే ఎవన్నన్న లీడర్ను వెంటబెట్టుకుని పోదాం. ఏ సంగతి తెల్సుకోక పోతే వాళ్ళ ఇంటికాడ ఎంత బాధపడిపోతరు. లీపు మనకి ఇంట్ల కా[illegible] అన్నాడు.

వెంకటస్వా   మాటలు, మల్లయ్యకు కొంత సబబె అనిపించింరి. కాని ఏ లీడ[illegible] దగ్గరికి పోవాలి అని ఆలోచన్ల పడ్డి. "మరి నాకైతే పేదరు తెల్వదు. నీకు తెల్సిన లీడరెవరన్నా ఉంటే పద ఆయన్నికల్సి స్టేషనుకు పోదాం" అన్నాడు చివరికి.

"సరే ఎవడో ఒకరు దొరక్కపోడు.. నాతోరా" అంటూ మల్లయ్యను వెంట పెట్టుకొని బస్తీ కొచ్చిండు.

బస్తీతో ఉన్న RMP డాక్టరు సదాచారి ఇంటిదారి పట్టిండు. డాక్టరు సదాచారికి నలబై ఏండ్లుంటాయేమో మనిషి కండపట్టి దున్నపోతులా ఉంటాడు. వృత్తి బాగానే నడుస్తుంది, దానికితోడు చిట్టీలు నడిపిస్తడు. ఇక మిత్తిలకిచ్చిన

ముత్తానికైతే బాగానే సంపాదించిండు. యాడాది క్రింది వరకు కాంగ్రెస్‌లో ఉండె టోడు. ఈ మధ్య రాష్ట్రం మొత్తం తె గుదేశం గాలి వీస్తుంది. ఇక పాతదాన్తో పసలేదని తెలుగుదేశంలోకి పార్టీ ఫిరాయించిండు. ముత్తానికైతే బ్రతక నేర్చినవాడు వేడినీళ్ళకు చన్నీళ్ళు తోడైనట్టు తన సంపాదనకు తోడుగా లీడరుగిరి ఉంది. దాని వల్ల ఆయన నష్టపోయిందేమీ లేదు. పైగా నాల్గు పైసలు ఆదాయమే ఉంది. పేరుకు పేరుంది. పోలీసోళ్లతోని లావాదేవీలున్నాయి.

డాక్టరుగారి కొత్తగా కట్టించిన బంగ్లాకాడికి వచ్చిండ్రు. దావఖాన్ల అంతగా మందిలేరు. ఆయన కూర్చున్న కుర్చీకి తలమీద ఫ్రేం కట్టించిన అన్నగారి నిలువెత్తు ఫోటోఉంది. వీళ్ళ రాకచూసి ఎంతవేరదాక పేపరు చదువుతున్న వాడల్లా పేపరు మూసి ఎంటనట్టుగా చూసిండు.

వెంకటస్వామి మల్లయ్య ఇద్దరు ఒక్కసారే సమష్కారం పెట్టారు. డాక్టరు గారు ప్రతిగా చెయ్యెత్తి... కూచోమన్నట్టు ముందున్న బెంచిలేసి చెయ్యి చూపిండు,

వెంకటస్వామి మెల్లగా సంగతంతా. చెప్పుకొచ్చి దయచేసి మీరు ఎట్లయినా మా వాన్ని విడిపించుకు రావాలి "అన్నాడు చివరగా"

"ఇంతకు అతను పోలీసు స్టేషన్లోనే ఉన్నాడని నమ్మకమేంటయ్యా. ఎటు పోయిండో ఏమో మనకెట్టా తెలుస్తది" అన్నాడు మాటవరసకు.

" దు సార్‌వాడు ఎటుపోయెటోడు కాదు రాత్రిపూట ఆలస్యంగా వస్తోంటే పోలీసులె పట్టుకపోయి ఉంటరు" అన్నాడు మల్లయ్య ఖచ్చితంగా.

వెంకటస్వామి కూడ "అంతె అయిఉంటుంది సార్ పెండ్లాం పిల్లలున్నాడు ఉన్న పళంగా ఎటు పోడు.

డాక్టరు చివరికి "సరే మీరు అంత గనం అంటాండ్లు కదా ఓ సారి పొయ్యి అయితే చూసి వస్తాను. అంత వంరాక మీరు ఇక్కడె ఉండండి". అని స్కూటర్ స్టార్టు చేసుకుని పోలీసు స్టేషనుకు పోయిండు. అలా వెళ్ళినవాడు అర్ధగంటకు కాని తిర్గిరాలెదు. వచ్చి రావటంతోనె హడావిడి పడిపోతు పోలీసు స్టేషన్లనె ఉన్నాడు కాని మీ వోడు రాడికలంటకదా ? పైగా మీవోని దగ్గర కరపత్రాలు కూడా దొరికినవట.

పిశ్చత్తి పుణ్యానికి వదిలిపెట్టలేపోలేవు. చివరికి నేను పోయినా కూడా నీకు ఈ గొడవలోనికి ఏంటి సంబంధం అంటూ నిలదీసిండ్లు ఇది నావల్ల కాదయ్యాఅన్నాడు

"అదేంటి సారు మీరు అట్లా అంటే ఎలా ? మా వానికి ఏ పాప పుణ్యం తెల్వదు ఉత్త అమాయకుడు వాని పనేందో వాడు తప్ప ఇతరుల జోలి పట్టించుకునె టోడుకాదు అటువంటోన్ని పట్టుకుని మీరు అట్లా అంటరసారు" అని మల్లయ్య బాధగా నిటూర్చిండు.

"నేను కాదయ్యా అనేది పోలీసులంటాండ్లు ఇటువంటి కేసుల మాట్లాడటోన్ని కూడ లోపలేసి తంతరు తెల్సిందా" అన్నడు డాక్టరు కోపాన్ని ప్రదర్శిస్తూ.

"మీరె ఏదో ఒకటి చెయ్యండిసారు. పాపం పిల్లలు కలోడు వెంకటస్వామి బతిమిలాడిండు.

"ఏదో నీవు తెల్సినోడివి ఇంతగనం అంటానవు అని నేనైతే ఉత్తగానేపోయి వచ్చిన కాని పోలీసాల్లు మనలాగుంటరా ? అంతో ఇంతో ఆశపడెడంటరు. వాళ్ళకేదో ముట్టచెప్పకుంటె వదిలిపెట్టెది కష్టం లేకంటె ఏదో కేసు పెట్టి జేలుకు పంపిస్తరు అలా ఎంతమందిని పంపించలేదు" అంటూ డాక్టరు నిర్లిప్తంగా మాట్లాడినా జవాబు కోసం ఆతృతగా ఎదురు చూసిండు.

"పైసలేమన్నా ఖర్చయితే పెట్టుకుంటరుసారు" వెంకటస్వామి.

"అట్లయితే ఏమన్నా ప్రయత్నం చెయ్యవచ్చు" అన్నడు డాక్టరు తేలిగ్గానిట్టూర్చి "ఎంతయితది" మల్లయ్య ఆ ఎంత, ఎక్కడ, ఒక వెయ్యన్నా కావాలి లేకుంటె పోలీసాళ్ళు ఇయ్యాల రేపు మన మాట వినరు" అన్నడు.

"వెయ్యంటే ఎట్లసారు చేసుకుంటె బ్రతికెటోడు ఉత్త పుణ్యానికి బట్ట కాల్చి మీదేసినట్టయింది ఏదో తమరె దయదలచి ఐదువందలకు చేసుకోండి" అన్నడు మల్లయ్య ప్రాధేయపడుతు.

"అరె నాకిస్తానవయ్యా పోలీసాళ్ళ వ్యవహారమంటె అంతె మరి" అంతకు తగ్గేది లేదన్నట్లుగా అన్నడు.

చివరికి వెంకటస్వామి అట్లయిట్లా చేసి ఆరువందలకు కుదిర్చిండు.

ఇక అక్కడ నుంచి మల్లయ్య ఇంటికొచ్చి రాజక్కతోని సంగతంత చెప్పిండు.

దాంతో ఏం చెయ్యాలో తోచక రాజక్క శోకాలు తీసింది. ఏడుస్తూనే కాసేపు ఊరుపేరు లేకుంటా దేవునింట్ల మన్నుపొయ్య అష్టమ్మ కష్టాలు తెచ్చిపెట్టిండు వాడినేమి అన్యాయం చేసినం శోకం తీసింది మరికాసేపు పోలీసోల్లను తిట్టింది. కాసేపు ఎర్రిపూవులు చూసి నెత్తి నోరు బాదుకుంది ఎంత ఏడ్చినా అర్చినా ఇంట్ల ఒక్క చిన్న కోత్త కూడా లేదు. ఉన్న పళంగా ఆరువందలు తేవాలంటే ఎక్కడికని పొయ్యేది కాసేపు పొల్లగాల్లనా దగ్గరికి వేసుకుని ఏడ్చింది పిల్లలకు ఇదేం అర్థంకాక బెదిరిపోయి వాళ్ళు ఏడ్చిండ్లు.

ఇంటి పక్కవాళ్ళు వాడకట్టువాళ్ళు అంతా గుమికూడిను అ తల్లి పిల్లల ఏడ్పులకు ఆడవాళ్ళు కూడా కన్నీళ్ళు కార్చిండు.

చివరికి రాజమ్మ పెండ్లినాడు తల్లిగారు పెట్టిన కాళ్ళ కడియాలు తీసిఇచ్చింది వాట్ని తీస్కపోయి అమ్మి దీసుకొచ్చేందుకు మల్లయ్య బయలుదేరిండు.

ఎట్లయితే అరెస్టు అయి రెండవనాడు రామలింగు ఇంటికొచ్చిండు మళ్ళీ ఎప్పటి లాగా శోకాలు రాజక్క శోకం పెట్టింది. ఏడ్చి ఏడ్చి దమ్ముకొచ్చి ఆగిపోయింది.

రామలింగు రెండు రోజులదాక మనిషికాలేదు. వాళ్ళంత పచ్చిపుండు తీర్గఅయి ఆ రెండు రోజులు జర్వము వచ్చి వోళ్ళు వెచ్చ చేసింది.

నాల్గోనాడు వొంట్లో ఇంకా నలతగాఉన్నా ఫస్టు షిఫ్టులో పనికి పోయిండు. ఎన్ని కష్టాలొచ్చిన పనిమాత్రం చెయ్యాలి లేకుంటే బతికేదెట్లా. నాలుగేండ్ల క్రిందట బాయిపనికి వచ్చినప్పుడు కష్టాలు గట్టెక్కుతయని తానెంత సంతోషపడ్డడు. ఆ సంతోషమంతా పేకమేడలా కూలిపోసాగింది. రోట్లోమించి పెనం మీదికి వచ్చి నట్టయింది బతుకు. అక్కడ పల్లెటూళ్ళో బతికిన బతుకులు గుర్తుకొచ్చింది. ఎనక్క చూసుకుంటేముంది. పల్లెటూర్ల దొరల పెత్తనం కూలి పెంపుకోసం చేసిన సమ్మెలు పోలీసులు దెబ్బలు గుర్తుకొచ్చినయి. వాట్ని తప్పించుకోవటం కోసం ఉన్న ఇల్లు జాగ అమ్మి నాలుగు వేలు అప్పయితే చేసి కష్టాలు గట్టెక్కుతయి కదా అని బాయి పనికి వచ్చిండు. కానీ ఏమైంది. అక్కడ ఊరి దొరలు ఇక్కడ బాయి దొరలు. అక్కడ పోలీసులు ఇక్కడ పోలీసులు. అక్కడ తన్నులు గుద్దులు ఇక్కడ అంతె ఎక్కడికి పోయిన ఒక్కటె తంతు. ఇదంత రామలింగుకు ఏం అర్థం కావటంలేదు.

బాయిమీద తెల్సిన తోటి కార్మికులంతా సానుభూతిగా పలకరించిండ్లు. అలా పలకరించిన వారిలో చాలామంది అప్పుడో ఇప్పుడో నిర్బంధాన్ని చవి చూసినవారే. వారిలో ఆనంద్ కూడా ఉన్నాడు. ఎర్రగా బక్కపల్చగా ఉండే ఆనంద్ వచ్చి ప్రేమ పూరితంగా భుజంమీద చెయ్యేసి. "దుష్ట కాలమొచ్చింది. రెక్కలు ముక్కలు చేసుకుని పన్జేసెటోడు దొంగయి పోయిండు. వాన్ని బ్రతకనియ్యరు వాని రక్త మాంసాలు పిండుకుని ఆస్తులు పోగుచేసికునెటోడు దొరయిపోయిండు. సచ్చేంతకాలం వాడు ముక్కుతు మూల్గుతు పన్చెయ్యవలసిందె, ఎప్పుడైన భరించలేక ఇదేందీ అంటే అది తప్పయిపోతుంది. తుపాకులేసుకొని పోలీసులొస్తాండ్లు ఎదురు తిర్గితే కాల్చి పారెయ్యటానికి సిద్ధమయితండ్లు దొంగలు లంగలు రాజ్యమేలుతండ్లు, కష్టం చేసుకుని నీతిగా బ్రతికెటోడు దొంగలు పోతండ్లు. అంత రాబందుల రాజ్యమైపోయింది ఆవేశంలో మాటలు రాక అతని గొంతు పెకలలేదు,

చుట్టూ గుమిగూడిన కార్మికులకు అది నిజమే అన్పించింది. అప్పటికి సమయం మించి పోతుందని బరువైన గుండెలతో కార్మికులు బావిలోకి దిగిపోయారు.

ఆ రోజు పనిలో రామలింగు చాలీగారక సరిగా చెప్పలేకపోయిండు పోలీసోల్ల దెబ్బలకు వొళ్ళు నొప్పులింకా తగ్గక తట్టెత్తుకునేటాల్లకు జబ్బలు పట్టినయి కాళ్ళు ముందుకు సాగలేదు. అతని అవస్త చూసి తోటి కార్మికులు సానుభూతిగా "నువ్వు కాసేపు కూచో అన్నా, అని పన్చేస్తుంటే వారించి మనిషో తట్టయితే పోసి ఆ రోజుకు రామలింగు బాపతు డబ్బులు నింపిండ్లు.

ఫ్యాక్టరీ నుండి తిర్గి వస్తాంటే ఎప్పటిలానె వెంకటస్వామికి వెంటవచ్చిండు కాని ఏం మాట్లాడకుండానే మౌనంగా నడవసాగిండు. అతను ఏదో చెప్తాడని గుంజాటన పడసాగిండు. రామలింగు కూడ అలిష్టకొద్ది ఏం మాట్లాడలేదు.

ఇద్దరు రోడ్డు మలుపున చెరోదారిన చీలిపోయే కాడికి వచ్చిండ్లు వెంకటస్వామికి ఒక క్షణమాగి "రామలింగన్నా ఇవాళ సాయంత్రం ఎటన్నా పోతానవా అంటూ ప్రస్తావించాడు.

"ఎటున్నది పోవటానికి ఇంటికాన్నె" "సాయంత్రం సింగరేణి కార్మిక సమాఖ్య వాళ్ళ మీటింగు ఉన్నది" వెంకటస్వామి.

973

సింగరేణి కార్మిక సమాఖ్య మీటింగ్ అనేటాల్లకు రామలింగుకు ఎందుకో భయమైంది నినగాక మొన్ననె ఉత్త పుణ్యానికి పోలీసులు పట్టుకపొయి చితకబాదిన సంగతి ఆరువందల అప్పు, కుటుంబమంత ఆగం ఆగం అయిన పరిస్థితి గుర్తుకొచ్చి "ఏమో ఏ మిటింగులో ఏమో" ఉత్త పుణ్యానికి బట్ట కాల్చి మీదేస్తాండ్లు ఇక మీటింగులు గీటింగులు అంటె బ్రతికెవశమా ఏదో నన్నిట్లా బ్రతకనియ్యి ఇప్పుడిక బుద్ధి వచ్చింది" అన్నాడు.

వెంకటస్వామి రామలింగు మాటలకేమి ఆశ్చర్యపోలే "నిజమే అన్నా బట్ట కాల్చి మీదేసినట్టుంది. పరిస్థితి ఇది వరదాక నీవు ఎందుకొచ్చిన సంఘాలు అంటే ముట్టనట్టు తిర్గుతున్నావు అట్లని నిన్ను వదిలెసిందెముంది గాలిదుమారం లేచినప్పుడు చిన్న చెట్టు పెద్ద చెట్టా ఊగతనె దింటయి. నాకేమీ సంబంధం లేదు నేను ఊగనంటే ఇక అది కూలిపోవల్సిందె మన పరిస్థితి అంతే మన ఇష్టమున్నా లేకున్నా మన మీద పని ఒత్తిడి పొలీసొల్ల కొట్టుడు తిట్టుడు తప్పుతుందా ?

రామలింగేమీ మాట్లాడలేదు. "ఆలోచించన్నా, మన గురించి మన కష్టాల గురించి ఎవరు పట్టించు కుంటరు మన గురించి మనమే పట్టించు కోకుంటె ఇక మనం బతికెదెట్టా ? ఇక తన్నులు గుద్దుల సంగతంటావా ? వందల సంఖ్యలో కుటుంబాలకు కుటుంబాలనే తీస్కపొయి చితకబాదుతాండ్లు గుడిసెలను పీకి తగలబెడ్తాండ్లు ఒడికి పొయి కాల్చి పిల్లగాల్లను కస్కపొయి కాళ్ళు వేళ్ళు విర్చేసిండ్లు మెరికలాంటి వాళ్ళను పట్టుకపొయి కాల్చి పారేసిండ్లు ఇంత గందరగోళం జర్గుతుంటే మనకేందని ఊకుంటే ఆగాలి దుమారంలో చివరికి మనం కూడా మిగలం" అన్నాడు వెంకటస్వామి.

రామలింగుకు వెంకటస్వామి మాటలు సబబే అనిపించింది కాసేపు ఎటు తేల్చు కోలేక పొయిండు.

"సాయంత్రం వస్తా ఇద్దరం కల్సిపొదాల" అని వెంకటస్వామి సెలవు తీసుకుని వెళ్ళిపొయిండు రామలింగు ఇంటి దారి పట్టిండు.

దీపాలు గుడ్డిపెట్టి చాలసేపయింది రామలింగు ఎటుతోచక వాకిట్లో మంచంలో ఎల్లెంకలుగా పండుకొని ఆకాశంలోని చుక్కలకేసి చూడసాగిండు. రాజమ్మ ఇంట్ల ఏదో పనిలో ఉంది పిల్లలు అప్పటికె నిదురకు ఉపక్రమించారు రామలింగు మనసులో

ఒసారి ఏదో గందరగోళంగా అంతా అతలాకుతలమైన ట్టుగా, చిందరవందరగా ఆలోచనలు, మళ్ళీ అంతలోకే ఏదో ప్రశాంతత, అంతా సాఫీగా, సద్యంగా ఉన్నట్టుగా సులువుగా ఉన్నట్లుగా తోచింది. వెంకటస్వామి రాకకోసం అతను పదో పదే గలమడ్లి కేసి చూడసాగిండు ఇరుకైన గుడిసెల దారులగుండా అటు ఇటు పొయే వాళ్ళు కనిపించిండ్లు ఊరకుక్క ఒకటి తోకాడించకుకుంట వచ్చి అతని కాళ్ళను మూరికిచూసి కాళ్ళకట్టకు నడుంవాల్చింది.

మరో పావుగంటకు వెంకటస్వామి వచ్చి పిలిసై రామలింగే మారు మాట మాట్లాడకుండా వెంటబయలు దేరిండు.

వాళ్ళు అలానందులు గొందులు తెర్గి ఊరు చివరికి వచ్చారు. అక్కడొక ముసలాయన పొగరాని చుట్టను కాడలన్ని లోట్టల ఎడంగా పీలుస్తూ వెంకటస్వామిని చూసి పరిచయ పూర్వకంగా నవ్వి అగోగా కనిపించె చింతచెట్టు క్రింది గుడిసే కాడి పొండ్లె అని చెయ్యెత్తి చూయించి మళ్ళీ యదాస్థానంలో కూచున్నాడు.

ఇద్దరు ఆ గుడిసెలోకి అడుగుపెట్టారు చుట్టుతడకలతో పైన కప్పిన ఎక్స్ పొజిష్ అట్టపెట్టె కప్పి ఉన్నాయి సాధారణంగా అక్కడున్న వేలాది గుడిసెల పొలిన ఆ గుడిసెలలో అప్పటికి పదిహేను ఇరువైమంది కార్మికులు జమయి ఉన్నరు. గుడిసె మధ్యలో మినుకు మినుకు మంటున్న చిన్న బుడ్డి దీపం వెలుతురు అస్పష్టంగా అందరి ముఖాలమీదికి ప్రసరిస్తుంది.

ఒక్కసారి కొత్తగా వచ్చిన రామలింగు, వెంకటస్వామిల కేసి చూసి "రాండ్లి ఇంత ఆలస్యమైందేమిటికూచో" అంటు ఒకతను కూచున్న కాన్నుంచి కాస్త జరిగిండు.

ఇద్దరు చతికిలపడ్డారు రామలింగు మెల్లమెల్లగా వాళ్ళు మాట్లాతున్న మాటలు వినపడసాగాయి.

"ఎ రం రోజులాయె చంద్రియ్యను బాయి మీది నుంచి పట్టుకుపోయి ఇంకా కోర్టుకు తీస్కపొర్రైరి కొట్టి కొట్టి చంపుతాండ్లట చూస్తు ఊరుకోవల్సిందెనా" అసహనంగా కోపంగా గునిగిండు.

మేనేజరు లంజకొడుకు రమ్మని పిల్చి పోలీసొల్లను పిల్చి పట్టిస్తె ఇక మన చూసుకుంట కూసుండుడేనా" ఇంకొకడు.

"మన బాయి మేనేజరుగాడు మరి చెల్లించుకుంటూండు ఎం చూసుకునో అ నిక్కుడు.

"అధికారం పోలీసుల్ల అండా"

"వాళ్ళకు పోలీసోల్ల అండ ఉంటే మనకు రాడికల్ అన్నల అండ ఉన్నది మేనేజరుగార్కి బుద్ధి వచ్చేట్టు చితక పొడిస్తె గాని బుద్ధిరాదు.

"అ... అ.... మాటలతోని అయ్యే పనా నాల్లు అంటిస్తె నే గొడ్డి కొడుకు దారికొస్తడు".

"నిజమె ఇదివరకు బాయిమీద వోవరు మెన్లు, సర్దార్లు లంచాలకు మర్గి వాళ్ళ ఇష్టమొచ్చినోళ్ళకు అన్టింగ్‌లు అలిక పనులు ఇచ్చిరి. మంచి పద్ధతికాదు రూల్ ప్రకారము నడుమని చిలక్కి చెప్పినట్టు చెప్తె వాళ్ళు ఓన్నారా ఇక ఇట్లయితే లాభం లేదని లంచాలు అడిగినాన్ని మనోల్లు చితకతన్నిండ్లు ఇక దాంతో వాళ్ళకు బుద్ధి వచ్చి సక్కగుంటాండ్లు.

"గిప్పుడు గట్లనే చెయ్యాలి" ఇట్ల యువకుల మాటలిని ఓ ముసలి కార్మికుడు చసరాదుర్రి మాట్లాడుతె తన్నులు గుద్దులంటరు పిండానికి పిడుక్కు ఒక్కటే మంత్రిమంటరు,

"లేకుంటే మేనేజరుగాడు ఇక ముందుకొచ్చి మాట్లాడే నొల్లందర్ని గట్లనె ఊడపీకి పోలీసులకు పట్టిస్తాంటే చూసుకుంట కూసోవాల్నా" మళ్ళి ఓ కార్మికుడు ముసలి కార్మికుని మాటలకు అడ్డు పోయిండు.

"ఇక గట్లయితే ఈ లోల్లిలెందుకునోరు మూసుకుని పడి ఉండక"

"మనకు రివిజనిష్టులకు తేడా ఉండదు"

"వాడు మనలను డిస్మిస్ చేస్తె వాన్ని కూడా మనం డిస్మిస్ చెయ్యాలి.

"అంటే"

"మామూలె ఒక మేనేజరు లంజకొడుకును సఫా చేస్తె తతిమ్మా వాళ్ళకు బుద్ధి వస్తది అన్నాడతను కోపంగా రెట్టిస్తూ కాసేపు ఎవరేం మాట్లాడలేదు ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఒకతను నెమ్మదిగా మాట్లాడ సాగిండు.

976

"నిజమె బాగా అణచివేతకు దిగిన మేనేజరుకు బుద్ధి చెప్పేందుకు మన ఏదో ఒకటి చేద్దాం. సరే కాని ఆ తర్వాత వచ్చే పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించారా ? ఇప్పటికంటె కూడా పోలీసులు ఇంకా ఆగం ఆగం చేస్తరు నిర్బంధం పెరిగిపోతుంది కాదు కూడదన్న కార్మికుల మీద కాల్పులకు కూడా సిద్ధపడవచ్చు ఆగా గా వచ్చె నిర్బంధాన్ని తట్టుకునే శక్తి మనకుందా ?" అందరి కేసి పరీక్షగా చూసి మళ్ళీ మాట్లాడసాగిండు, "గోదావరి ఖనిలో ఉన్న మొత్తం బావుల్లో మనకు ఎన్ని బావుల మీద పట్టు ఉంది. రేపు శతృవు తలపెట్టిన నిర్బంధాన్ని ఎదిరించి మనం ఎలా ముందుకు పోగల్గుతం ఇప్పటికి చాలామంది కార్మికుల ఇంకా నిర్లిప్తంగా అంటీముంటనట్టుగా దింటాండ్లు. ప్రతి బావి మీద మన యూనిట్లు పనేస్తున్నాయా అంటె లేదనే చెప్పాలి ఈ పరిస్థితిలో మనం తీసుకోబోయే చర్య ఎలా ఉండాలి ఒక్కసారి తప్పటడుగు వేస్తె మళ్ళి మనం దాన్ని వెనక్కి తీసుకొవటం ఎంతో కష్టమౌతుంది మను ఎంతో కష్టపడాల్సి ఉంటుంది అన్నాడు.

అతని మాటల్లో జజముందని పించింది చాలామందికి కానీ దీపం ప్రక్కన కూచున్న కార్మికుడు అంతవరదాక దుర్గ్రికాలేసుకున్న వాడల్లా సాపుకుని బీడి తీసి ముట్టించుకుని, రెండు దమ్ములు లాగి నెమ్మదిగా అటు ఇటు యిద్దర్ని చూసి వరేమి మాట్లాడక పోయేసరికి తనె మాట్లాడసాగిండు.

"నిజమె మన మిత్రుడు చేప్పిన మాటల్లో నిజముంది ఇంతకు ముందు మన సోదరులు చెప్పిన దాన్లొనూ నిజముంది రెండింటిని సమన్వయం చేసుకొవటం ద్వారానే మనం ముందుకు పోగల్గుతాం మన పోరాటం పురోగమిస్తున్న కొలనీ ఈ వైరుధ్యం ఏదో ఒక స్థాయిలో ఎదురౌతూనే ఉంటుంది. ఒక వైపు మన అర్గనైజేషన్ అనుకున్నంత స్థాయిలో లేదు వాస్తవమే మన వైపు పరిస్థితులు మనల్ని ముందుకు తోస్తున్నాయి పరిస్థితులు ఎటు తీసుకపోతుంటె అటు కొట్టుకపోవటమా ? లేక పరిస్థితుల మీద మన అధిపత్యం వహించటమా? ఒక వైపు ఇంకా నిర్లిప్తంగా అంటి అంటనట్టున్న కార్మికులు, మరో వైపు మేనేజిమెంటు అణిచివేతంకు పోలీసు నిర్బంధానికి వ్యతిరేకంగా కసితో తెగించి ముందు కొస్తున్న కార్మికులు ఈ ఇద్దరి మధ్య సమన్వయం కావాలి వర్గ కసితో ముందుకొస్తున్న కార్మికులను ఇప్పుడు సమయం కాదు సమయం వచ్చి దాక వేచి ఉందాం అంటే ఇప్పటికే డిస్మిస్‌లు అయి, పోలీసువాళ్ళ వేధింపులకు నిత్యం

గురి అవుతు వాళ్ళు ఇక ఎంతో కాలం నిలవగలరు. అటువంటి వారిని పోరాటంలో ఇంకా ముందుకు తీసుకురావల్సిన కర్తవ్యం మనకుంది, అదే సమయంలో ఇంకా అంటీ అంటనట్టున్న కార్మికులను కూడా మనం పోరాటంలోకి తీసుకువచ్చి, ప్రతి వానిని ప్రతి వాడను మనమొక పోరాట కేంద్రంగా చేయాల్సిఉంది" కాసేపు అని అందరు తన మాటలు వింటున్నారో లేదో తెలుసుకోవడం కోసమన్నట్టుగా క్షణం సేపు ఆగి మళ్ళీ మాట్లాడసాగిండు.

ఈ రోజు ప్రతి కార్మికునికి అనివార్యంగా పోరాటంలోకి రావల్సిన పరిస్థితి ఉంది, ఒక వైపు మేనేజిమెంటు అణిచివేతలు, మరోవైపు నిర్బంధం, ఒక మాటలో చెప్పాలంటే కార్మికుని పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యిలా ఉంది. మనలో చాలా మంది గ్రామాల్లో బ్రతుకు లేక గ్రామాల్లో దొరల దోపిడి భరించలేక గ్రామాలను వదిలిపెట్టి బ్రతుకు తెరువు కోసం బాయి పనికి వచ్చిన వాళ్ళమే అన్నాడు.

"అవును నిజమే" అన్నాడు రామలింగు "అయితే మన బ్రతుకు మాత్రం రోట్ల నుండి పెనా మీదికి వచ్చినట్టయింది కంపినోడు రోజురోజుకు కొత్త కొత్త ఎత్తుగడలతో వాని లాభాల కోసం మన రక్తాన్ని చమటను మరింత పిండుకోవటం కోసం ముందు కొస్తాండ్లు. నిన్న మస్టర్ల కోత చట్టమన్నడు. ఇవ్వాల అండర్ గ్రౌండ్ డిస్ట్రిబ్యూషన్ అని పని వొత్తిడి పెంచిండు ఎదురు తిరిగితే పోలీసు మన ముంగి గుండెలకు తుపాకులు ఎక్కుపెట్టి పని తీసుకోవాలని చూస్తాండ్లు వెనక్కి తిర్గి చూసుకుంటే అక్కడ పల్లెటూళ్ళో దొరలున్నరు, ఇక్కడ బాయి దొరలున్నరు, అక్కడ పోలీసులు తన్నులు గుద్దులు, ఇక్కడ అదే తంతు ఒక్కసారి మనం పల్లెటూరి నుంచి పారిపొయి బొగ్గు బాయిలకు వచ్చిను ఎక్కడైనా ఒక్కటె తంతు అయినప్పుడు మనం ఇక ఇక్కడనుంచి ఎక్కడికి పారిపోదాం" ఆవేశంతో గంభీరమైన అతని గొంతు అందర్ని ప్రశ్నిస్తున్నట్టుగా ఆగిపోయింది.

"ఇక మనం పారిపోవడానికి ఏ దారి లేదు మనం జీవితంలో పారిపోతు పారిపోతు ఆఖరి మజిలికి వచ్చినం ఇప్పుడు మనముందున్నది రెండే రెండు మార్గాలు ఒక్కటి ఈ అణిచివేత, పీడనను భరించుతూ నికృష్టంగా చావటమా ? ఎదురు తిరగడమా అన్నది రెండవ మార్గం.

"మనమింకా సర్దుకు పోయి బతుకుదామన్నా ఈ దోపిడీ వ్యవస్థ కొరల్లోనలిగి నశించి పోవటమే ఎలాగుచావు తప్పనప్పుడు మనమింకా మొదటి మార్గంలో పయనించటంలో అర్థంలేదు తప్పనిసరిగా నిజమైన చీము నెత్తురున్న మనుష్యులుగా రెండవ మార్గంలోకి పయనించాలి అంతకు మించి మనకు వేరే దారి లేదు. మనముందున్నది ఒక్కటే దారి అది పోరాట దారి మనకోసం కాకున్నా మన ముందు తరమైన మన పిల్లల భవిష్యత్తు అయినా మనలా నికృష్టంగా ఈ దోపిడి వ్యవస్థ ఉక్కుపాదాల క్రింద మనలాగె నశించి పోకుండా ఉండటం కోసమైనా మనం పోరాడక తప్పదు. ఇది చరిత్ర అనివార్యంగా మనపై పెట్టిన గురుతరమైన బాధ్యత దీన్ని మనం నిర్వర్తించాలి ఇదే సత్యాన్ని మనం మన తోటి కార్మికులకు అర్థమయ్యేలా నచ్చచెప్పాలి వాళ్ళను కూడా పోరాటంలోకి తీసుకురావాలి. అప్పుడే మనం ఈ గండినిపూడ్చగలము అట్లా కాకుండా మనం తొందరపెడ్తె నష్టపోదాం అదే సమయంలో మన పురోగమనానికి ఎట్టి అడ్డంకులు వచ్చినా, ఎన్ని కష్టాలు కల్గినా మనం వాటిని తొలగించుకుంటు ముందుకు పోవతప్పదు ఈ రెండు కర్తవ్యాలను మనం ఒకేసారి నిర్వర్తించాల్సి ఉంటుంది" అన్నాడు.

నిత్యం జీవితంలో ఎదురౌతున్న అనేక సంఘటనలకు ఉదహరిస్తూ ఆయా సంఘటనల మధ్య అలలు అలలుగా అంతర్లీనంగా పురోగమిస్తున్న పోరాట క్రమాన్ని వాళ్ళ హృదయాల్లోకి చొచ్చుకపొయేల చెప్పసాగిండు రామలింగుకు ఆయన మాటల్లో అవాస్తవమైన దేది కనిపించలేదు వాటిని అవలోకన చేసుకునేందుకు అతను శ్రద్ధగా వినసాగిండు.

ఆయన మాటలింకా ఇలా సాగినయి "ఈ పోరాట పథంలో మనం ఒంటరిగా లేము, గ్రామాల్లో మన రైతుకూలీ సహోదరులు, అడవులలో గిరిజనులు, తెగించి సాయుధ పోరాటాలకు దిగుతున్నారు. వాళ్ళతో మనం భుజం భుజం కల్పి పోరాడ వల్సిన సమయం ఆసన్నమైంది ఈ పోరాటంలో మనవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి ఇంకా వెనకబడి ఉన్న మన సోదర కార్మికులను పెద్ద సంఖ్యలో పాల్గొనటానికి ఉద్యమానికి నాయకత్వం వహించటానికి తర్ఫీదు చెయ్యాలి. ఈనిర్బంధ పరిస్థితిలో మనకు రోజు రోజుకు లీగల్ అవకాశాలు ఏ మాత్రం ఇవ్వకుండా శత్రువు తీసుకో-వాల్సిన అన్ని చర్యలకు దిగుతున్నాడు వాటిని అడ్డుకోవటం కోసం మనం ప్రత్యా

మ్మాయి పద్ధతులను, ఎత్తుగడలను అనుసరించాలి. వాడవాడలా బావిబావికి పోరాట కమిటీలు ఏర్పాటు చేసి, ఈ తుపాకి రాజ్యాన్ని తుపాకితోనే అంతం చెయ్యటానికి కార్మిక వర్గ సాయుధ పోరాట దళాలను తయారు చేయాలి. మనదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేయాలి అంటూ అతను ఆవేశంగా చాలా సేపు మాట్లాడిండు.

రామలింగుకు ఆయన మాటలెంటుంటె ఎందుకో అవి అతను ఉద్దేశించే చెప్పి నట్లనిపించింది. ఎన్నో ఏళ్ళుగా తనలో ఏరుకుపోయిన కోపానికి కసి, నిశ్చయతతో భయంతో అంధకార బంధురమైన హృదయంలోకి ఏదో కొత్త వెల్గు ప్రసరించినట్లుగా అనుభూతి చెందాడు ప్రవాహంలో దారి తెన్ను లేకుండ కొట్టుకుపోతున్న వాడికి గమ్యం చేర్చే నావ దొరికినట్టయింది దాన్ని వదులుకోవటానికి ఇంకతను సిద్ధంగాలేడు అనుకున్నాడు.

మీటి గు అయిపోన తర్వాత వెంకటస్వామి రామలింగు ఇద్దరు ఇంటి దారి పట్టారు రామలింగు త్రోవ పొడుగుతా ఇంతవరదాక తను విన్నమాట , తను బ్రతికిన బ్రతుకును పోల్చుకుంటు ఏడ్వసాగిండు

వెంకటస్వామి "ఉ" కొడ్తానే ఉన్నా. మధ్య మధ్య రామలింగు మాటలకు అడ్డుపోయి మనలాంటి కష్టజీవులు దోపిడి పీడనలేని రాజ్యాన్ని గెలుచుకున్న సంగతులు చెప్పసాగిండు.

అలా మాటలు సాగిస్తూ చివరికి చెరోదారిన చీలిపోయి ఇంటిదారి పట్టారు.

ఆ రాత్రంతా రామలింగుకు నిదురపట్టలేదు. అతను అలా గుడిసెవాసాలకేసి చూస్తూ ఆలోచిస్తూ చాలా సేపు మేలకువగా ఉండిపోయాడు. అతని మ న సు లో ఆలోచనలు సుళ్ళు తిరగసాగినయి. అతను అస్పష్టంగా గొనుక్కోసాగిండు. అవేవీ పెదవులు దాటి రాలేదు కాని అవి అతని మనసులో మారుమోగుతున్నాయి.

"మనం పొ రి పో తూ పొ రి పో తూ చివర మజిలికి వచ్చినం. ఇప్పుడు మన ముందున్నది ఒక్కటే దారి అదే పోరాటదారి యిలా పలవరిస్తూనే ఎప్పుడో తెల్లవారు జామున నిదురలోకి జారుకున్నాడు.